

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువత యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | గురువారం 11, జూన్ 2026 | సంపుటి :16 సంచిక :71 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



## భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం..
# చరిత్రలో నిలిచే రోజు

- ప్రపంచంలోనే గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి తొలి అడుగు
- ఆధునిక భారత్‌కు నూతన నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




2 లో..

భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం.. చరిత్రలో నిలిచే రోజు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం ప్రారంభంకానుంది. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి తొలి అడుగు పడనుందన్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కేవలం 6 నెలల్లోనే రికార్డు సమయంలో భవనం పూర్తైందన్నారు.



## భారత్‌లో స్టార్‌లింక్ సేవలు ఇప్పట్లో లేనట్టేనా.. మస్క్ బృందం స్పందన ఏంటంటే..

ఎలాన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థ స్టార్‌లింక్ భారత్‌లోకి ప్రవేశించేందుకు ఎప్పట్నుంచో ప్రయత్నిస్తోంది. అయితే స్టార్‌లింక్‌కు తుది అనుమతుల ప్రక్రియను కేంద్రం తాత్కాలికంగా నిలిపివేసినట్లు వార్తలు వస్తున్నాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని భద్రతా సంస్థలు స్టార్‌లింక్‌కు అవసరమైన చివరి క్లియరెన్స్ ఇవ్వకుండా నిలిపివేశాయని తెలుస్తోంది,

2

## మీనాక్షి నామినేషన్ తిరస్కరణ..
# సీఈసీని ఆశ్రయించిన కాంగ్రెస్ నేతలు..



2

రాజ్యసభ ఎన్నికలకు ముందు తగిలిన ఎదురుదెబ్బపై పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకుంది. మధ్యప్రదేశ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్ ను కలిసి తమ అభ్యంతరాలను తెలియజేసింది. నామినేషన్ దాఖలు సమయంలో తెలంగాణలో పెం డింగ్‌లో ఉన్న ఒక కేసుకు సంబంధించిన వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది



2

## రాహుల్ గాంధీని కలిసిన అభిషేక్ బెనర్జీ

తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ని కలిశారు. నేపథ్యంలో రాహుల్‌ను అభిషేక్ బెనర్జీ కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## నెహ్రూ రికార్డును అధిగమించిన
# మోదీ.. ప్రధానిగా సరికొత్త చరిత్ర

భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కువ కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును నరేంద్ర మోదీ బ్రేక్ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందిస్తున్న రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని ఆయన కొనియాడారు.

2



## ప్రజాసేవ అనేది సుపరిపాలనకు
# పెద్ద పరీక్ష



- అవిశ్రాంతంగా పనిచేసినప్పుడే ప్రజా విశ్వాసాన్ని చూరగొంటారు
- ప్రజలు ప్రేమ, నమ్మకం, ప్రజాదరణతో సుదీర్ఘ పాలన
- ప్రధాని పదవిలో చరిత్ర సృష్టించిన మోదీ..
- మంత్రివర్గం స్టాండింగ్ ఒవేషన్, తీర్మానం

వివరాలు 2 లో..

భారత ప్రధానిగా సుదీర్ఘకాలం పాటు పదవిలో కొనసాగుతూ చరిత్ర సృష్టించినందుకు నరేంద్ర మోదీ ని అభినందిస్తూ కేంద్ర మంత్రివర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. బుధవారంనాడిక్కడ జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ప్రధానమంత్రిని అభినందిస్తూ మంత్రులంతా లేచి నిలబడి చప్పట్లతో 'స్టాండింగ్ ఒవేషన్' ఇచ్చారు.

## కో-లివింగ్ హాస్టల్స్‌పై కమిటీ వేయాలి: ప్రభుత్వ సలహాదారు వీహెచ్



ప్రస్తుత సమాజంలో యువతీ యువకులు కలిసి ఉండే 'కో లివింగ్ హాస్టల్స్' సంస్కృతిపై సర్వత్రా చర్చ నడుస్తున్న వేళ.. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ హాస్టల్స్ నిర్వహణ తీరు, అక్కడ అసలు ఏం జరుగుతోంది, యువత ఏ విధంగా ప్రభావితమవుతోంది అనే అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

వార్త 2లో



## మమతకు షాక్.. టీఎంసీకి మరో ఎంపీ రాజీనామా..

మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సుష్మితా దేవ్ తాజాగా రాజీనామా చేశారు. ఈ వారంలో టీఎంసీకి రాజీనామా చేసిన రాజ్యసభ రెండో ఎంపీగా సుష్మిత నిలిచారు. ఇప్పటికే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేల తిరుగుబాటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న టీఎంసీకి ఇది మరో పెద్ద ఎదురుదెబ్బసుష్మితా దేవ్ 2021లో కాంగ్రెస్‌ను వీడి తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు.

2

## పీసా చట్టం.. ఆదివాసీల నిర్ణయాధికారానికి
# రక్షణ కవచం

2



పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు. గ్రామసభలను బలోపేతం చేసి గిరిజన హక్కులను కాపాడాలన్నారు. ఈరోజు( బుధవారం) రాజేంద్రనగర్‌లో పీసా చట్టం అమలుపై రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను మంత్రి ప్రారంభించి... ప్రసంగించారు.

# భారత్‌లో స్టార్‌లింక్ సేవలు ఇప్పట్లో లేనట్టేనా.. మస్క్ బృందం స్పందన ఏంటంటే..

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

ఎలాన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థ స్టార్‌లింక్ భారత్‌లోకి ప్రవేశించేందుకు ఎప్పట్నుంచో ప్రయత్నిస్తోంది. అయితే స్టార్‌లింక్‌కు తుది అనుమతుల ప్రక్రియను కేంద్రం తాత్కాలికంగా నిలిపివేసినట్లు వార్తలు వస్తున్నాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని భద్రతా సంస్థలు స్టార్‌లింక్‌కు అవసరమైన చివరి క్లియరెన్స్ ఇవ్వకుండా నిలిపివేశాయని తెలుస్తోంది, .ఇరాన్‌లో అధికారిక లైసెన్స్ లేకపోయినా, అక్కడ జరిగిన ఘర్షణల్లో స్టార్‌లింక్ టెర్మినల్స్‌ను ఉపయోగించారనే నివేదికలు భారత అధికారుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది. స్టార్‌లింక్ ఇప్పటికే భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించేందుకు అవసరమైన కొన్ని అనుమతులు పొందినప్పటికీ, వాణిజ్య సేవలు ప్రారంభించడానికి ఇంకా తుది భద్రతా ఆమోదం లభించలేదు. ఇప్పుడు ఆ ప్రక్రియ నిలిచిపోయినట్టు వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వార్తలు పూర్తిగా అవాస్తవాలని స్టార్‌లింక్ కొట్టిపడేసింది. భారత ప్రభుత్వంతో జరుగుతున్న చర్చలు సానుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉన్నాయని కంపెనీ పేర్కొంది.ారత మార్కెట్లో ప్రవేశించేందుకు అవసరమైన అనుమతుల ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించింది. 'నిరాధార కథనాలకు పూర్తి విరుద్ధంగా భారత ప్రభుత్వంతో వేగంగా చర్చల ప్రక్రియ కొనసాగుతోంది. మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చింది. సేవలు అందించేందుకు అవసరమైన అన్ని నియంత్రణ, సమ్మతి ప్రక్రియల విషయంలో ప్రభుత్వంతో పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాం' అని స్టార్‌లింక్ బిజినెస్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ లారెన్ డ్రేయర్ ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

# మమతకు షాక్.. టీఎంసీకి మరో ఎంపీ రాజీనామా..

పశ్చిమబెంగాల్ న్యూస్‌వార్ ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సుష్మితా దేవ్ తాజాగా రాజీనామా చేశారు. ఈ వారంలో టీఎంసీకి రాజీనామా చేసిన రాజ్యసభ రెండో ఎంపీగా సుష్మిత నిలిచారు. ఇప్పటికే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేల తిరుగుబాటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న టీఎంసీకి ఇది మరో పెద్ద ఎదురుదెబ్బసుష్మితా దేవ్ 2021లో కాంగ్రెస్‌ను వీడి తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం పార్టీ తరఫున రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఇటీవలి కాలం వరకు మమతకు ఆత్మీయురాలిగా మెలిగారు. హఠాత్తుగా పార్టీకి రాజీనామా చేశారు. టీఎంసీకి చెందిన కొందరు తిరుగుబాటు ఎంపీలు ప్రత్యేక పార్లమెంటరీ బ్లాక్ ఏర్పాటు చేసి ఎన్డీయేకు మద్దతు ఇవ్వనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. ఈ పరిణామాల మధ్య సుష్మితా దేవ్ రాజీనామా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవలి కాలంలో పార్టీకి చెందిన పలువురు నేతలు మమతా బెనర్జీ నాయకత్వంపై బహిరంగ విమర్శలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలవడంతో చాలా మంది నేతలు పార్టీని వీడుతున్నారు. సోమవారం నాడు, సీనియర్ తృణమూల్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు సుఖేందు శేఖర్ రాయ్ రాజీనామా ప్రకటించారు.

# మీనాక్షి నామినేషన్ తిరస్కరణ.. సీఈసీని ఆశ్రయించిన కాంగ్రెస్ నేతలు..

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

రాజ్యసభ ఎన్నికలకు ముందు తగిలిన ఎదురుదెబ్బపై పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకుంది. మధ్యప్రదేశ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ)ను కలిసి తమ అభ్యంతరాలను తెలియజేసింది. నామినేషన్ దాఖలు సమయంలో తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఒక కేసుకు సంబంధించిన వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ అంశాన్ని పరిశీలించిన రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను తిరస్కరించారు. ఈ నిర్ణయంపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్య అని ఆరోపించింది. కాంగ్రెస్ సీనియర్ నేతలు ఎన్నికల సంఘం కార్యాలయానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. నామినేషన్ తిరస్కరణ వ్యవహారంపై న్యాయపరంగా పోరాడేందుకు సిద్ధమవుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.

# రాహుల్ గాంధీని కలిసిన అభిషేక్ బెనర్జీ

న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ని కలిశారు. టీఎంసీలో నెలకొన్న రాజకీయ సంక్షోభం, ఎంపీల రాజీనామాల పర్వం కొనసాగుతున్న నేపథ్యంలో రాహుల్‌ను అభిషేక్ బెనర్జీ కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనికి ఒక రోజు ముందు కాంగ్రెస్ పార్లమెంటరీ చీఫ్ సోనియాగాంధీని ఆమె నివాసంలో టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కలుసుకున్నారు. అందుకు కొనసాగింపుగానే అభిషేక్ బెనర్జీ రాహుల్‌ను కలుసుకున్నట్టు చెబుతున్నారు.

## వేగంగా మారుతున్న సమీకరణలు

టీఎంసీలో చెలరేగిన తుపాను బుధవారంనాడు కూడా కొనసాగింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సుస్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆ వెంటనే అస్సాం ముఖ్యమంత్రి హింత బిశ్వశర్మను ఢిల్లీలో కలుసుకున్నారు. దీంతో ఆమె బీజేపీలో చేరే అవకాశం ఉందనే ఊహాగానాలు నెలకొన్నాయి. దీనికి ముందు ఈనెల 8న టీఎంసీ రాజ్యసభ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ రాజీనామా చేశారు. సుమారు 20 మంది లోక్‌సభ ఎంపీలు తిరుగుబాటు చేయడంతో టీఎంసీలో చీలిక అనివార్యం కానుందనే ఊహాగానాల మధ్య రాజ్యసభ ఎంపీల రాజీనామా పర్వం కొనసాగుతుండటం ఆ పార్టీని ఆందోళనకు గురిచేస్తోంది. ఇండియా కూటమి ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమైన సమయంలోనే టీఎంసీ లోక్‌సభ ఎంపీల తిరుగుబాటు సంచలనమైంది. ఈ పరిణామాల నేపథ్యంలో టీఎంసీ అగ్రనేతలు వరుసగా కాంగ్రెస్ కేంద్ర నాయకత్వాన్ని కలుస్తున్నారు. అభిషేక్ బెనర్జీ, రాహుల్ సమావేశంలో ప్రధానంగా ఇండియా కూటమిలో సమన్వయం, టీఎంసీలో తిరుగుబాట్లు, పునరుద్ధరణ చర్యలపై చర్చించినట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేల ఫోర్జరీ సంతకాల కేసులో ఈడీ సోదాల నేపథ్యంలో అభిషేక్ బెనర్జీని అరెస్టు చేసే అవకాశాలు కూడా ఉన్నాయనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి.



# భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం..చరిత్రలో నిలిచే రోజు

**ప్రపంచంలోనే గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి తొలి అడుగు**

**ఆధునిక భారత్‌కు నూతన నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, సమాచార యోగి ప్రతినిధి



భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం.. చరిత్రలో నిలిచే రోజు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం ప్రారంభంకానుంది. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి తొలి అడుగు పడనుందన్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కేవలం 6 నెలల్లోనే రికార్డు సమయంలో భవనం పూర్తైందన్నారు. ఆధునిక భారత్‌కు నూతన నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ ఉండనుందని సీఎం తెలిపారు. ప్రపంచంలోనే గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రణాళిక, సాంకేతికత, సుస్థిర అభివృద్ధికి ప్రతీకగా ఫ్యూచర్ సిటీ మారబోతోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ డెవలప్మెం ట్ అథారిటీ కార్యాలయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగిం చనున్నారు. రూ.20 కోట్లతో 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఖీజణూ భవన నిర్మాణం జరిగింది. ప్రారంభానికి ముందే ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి నెట్ జీరో భవనంగా గుర్తింపు పొందిన విషయం తెలిసిందే.

# ప్రజాసేవ అనేది సుపరిపాలనకు పెద్ద పరీక్ష

**అవిశ్రాంతంగా పనిచేసినప్పుడే ప్రజా విశ్వాసాన్ని చూరగొంటారు**

**ప్రజలు ప్రేమ, నమ్మకం, ప్రజాదరణతో సుదీర్ఘ పాలన**

**ప్రధాని పదవిలో చరిత్ర సృష్టించిన మోదీ..**

**మంత్రివర్గం స్టాండింగ్ ఒవేషన్, తీర్మానం**

న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి



సుపరిపాలనే అది పెద్ద పరీక్ష

భారత ప్రధానిగా సుదీర్ఘకాలం పాటు పదవిలో కొనసాగుతూ చరిత్ర సృష్టించినందుకు నరేంద్ర మోదీ ని అభినందిస్తూ కేంద్ర మంత్రివర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. బుధవారంనాడిక్కడ జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ప్రధానమంత్రిని అభినందిస్తూ మంత్రులంతా లేచి నిలబడి చప్పట్లతో 'స్టాండింగ్ ఒవేషన్' ఇచ్చారు. ప్రధానమంత్రి 4,399 రోజుల సుదీర్ఘ పాలన అభినందనీయమని కొనియాడారు. తొలి సార్వత్రిక ఎన్నికల తర్వాత అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 4,398 రోజులు పదవిలో కొనసాగారు. ఆ రికార్డును ప్రధానమంత్రి మోదీ నేటితో అధిగమించారు.

ప్రజాసేవ అనేది సుపరిపాలనకు అదిపెద్ద పరీక్ష అని ప్రధానమంత్రి మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. వినయం, అంకితభావం, కర్తవ్య దీక్షతో అవిశ్రాంతంగా పనిచేసినప్పుడే ఎవరైనా ప్రజా విశ్వాసాన్ని చూరగొంటారని పేర్కొన్నారు. ప్రధానమంత్రిగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ, విదేశీ ప్రముఖులు పలువురు మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి మోదీ 12 ఏళ్ల పాలనను మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రశంసించారు. వలస పాలకుల హయాంలో ఏర్పడిన న్యూనతను సమర్థవంతంగా ప్రస్తుత ప్రభుత్వం అధిగమించిందంటూ అభినందించారు. కోట్లాది మంది ప్రజలు ప్రేమ, నమ్మకం, ప్రజాదరణతో సుదీర్ఘ పాలన అందించిన క్రెడిట్ ప్రధానమంత్రి మోదికి దక్కుతుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసించారు. సాధికారక, అభ్యుదయం, అభివృద్ధి, స్వయం సమృద్ధి భారత్ నిర్మాణంలో మోదీ 4,399 రోజుల ప్రయాణం ఒక సువర్ణాధ్యాయమని అన్నారు. మోదీ 12 ఏళ్ల సుదీర్ఘ పాలన ముగించుకున్న విశిష్ట సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, మన్సుక్ మాండవీయ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా పలుదేశాల నుంచి కూడా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం అభినందన సందేశం పంపారు. ప్రపంచ వేదికగా ఆర్థికంగా, సాంకేతికంగా, సైనికపరంగా ఎదుగుదలను సాధించడంలో భారతదేశ నాయకుల కృషిని ప్రశంసించారు. ప్రధానమంత్రి రాజకీయ ప్రయాణాన్ని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ శ్లాఘించారు. ఎన్నికైన ప్రధానిగా దేశానికి సుదీర్ఘకాలం సేవలందించిన నరేంద్ర మోదీని అభినందించారు. దశాబ్దాలుగా ఆయన అందిస్తున్న ప్రజాసేవ, నాయకత్వానికి ఇదొక నిదర్శనమని అన్నారు. మోదీకి 'ఆల్ ద బెస్ట్' చెప్పారు.

# నెహ్రూ రికార్డును అధిగమించిన మోదీ.. ప్రధానిగా సరికొత్త చరిత్ర

కరీంనగర్, న్యూస్‌వార్ ప్రతినిధి

భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కువ కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును నరేంద్ర మోదీ బ్రేక్ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందిస్తున్న రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని ఆయన కొనియాడారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. 'రాబోయే 2047 సంవత్సరం వరకూ నరేంద్ర మోదీయే దేశ ప్రధానిగా కొనసాగాలి. విప్లవాత్మక నిర్ణయాల వల్ల ప్రపంచ దేశాల ముందు భారతదేశ కీర్తి ప్రతిష్టలు శరవేగంగా పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే భారత్‌ను 'విశ్వగురు' స్థానంలో నిలబెట్టడం ఖాయం' అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ వ్యవహారంపై మీడియా అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందించారు. ఆ వివాదం పూర్తిగా ఎన్నికల కమిషన్ (జుజ×) పరిధిలోని అంశమని, చట్టప్రకారం ఈసీనే దానిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# కో-లివింగ్ హాస్టల్స్‌పై కమిటీ వేయాలి: ప్రభుత్వ సలహాదారు వీహెచ్

హైదరాబాద్,

ప్రస్తుత సమాజంలో యువతీ యువకులు కలిసి ఉండే 'కో లివింగ్ హాస్టల్స్' సంస్కృతిపై సర్వత్రా చర్చ నడుస్తున్న వేళ.. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ హాస్టల్స్ నిర్వహణ తీరు, అక్కడ అసలు ఏం జరుగుతోంది, యువత ఏ విధంగా ప్రభావితమ వుతోంది అనే అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వీహెచ్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం నడుస్తున్న కో-లివింగ్ హాస్టల్స్‌లో అసలు ఏం జరుగుతుందో క్షుణ్ణంగా పరిశీలించాలి. అక్కడ చోటుచేసుకుంటున్న పరిస్థితులపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలి. అలా చేసిన తర్వాతే వాటిని పూర్తిగా రద్దు చేయాలా? లేక కఠినమైన నిబంధనలను అమలు చేయాలా? అన్న విషయంపై స్పష్టత వస్తుంది. ఇలాంటి హాస్టల్స్ పరిధిలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే సమాజంలో, మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కో-లివింగ్ హాస్టల్స్‌లో అమ్మాయిల తప్పా? లేక అబ్బాయిల తప్పా? తెలుసుకోవాలి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే కమిటీ ద్వారా సమగ్ర విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి' అని అన్నారు.

# పీసా చట్టం.. ఆదివాసీల నిర్ణయాధికారానికి రక్షణ కవచం: మంత్రి సీతక్క

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు. గ్రామసభలను బలోపేతం చేసి గిరిజన హక్కులను కాపాడాలన్నారు. ఈరోజు(బుధవారం) రాజేంద్రనగర్‌లో పీసా చట్టం అమలుపై రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను మంత్రి ప్రారంభించి... ప్రసంగించారు. పీసా చట్టంపై అధికారులు, ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన అవసరమని తెలిపారు. పీసా కేవలం చట్టం కాదని.. ఆదివాసీల స్వయం నిర్ణయాధికారానికి రక్షణ కవచమని వెల్లడించారు.

## పేద వారి కోసం పనిచేయడమే ప్రజాసేవ..

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని.. గ్రామసభలే ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలని మంత్రి తెలిపారు. సహజ వనరులపై గ్రామసభల నిర్ణయాధికారాన్ని పీసా చట్టం కల్పించిందన్నారు. చట్టం ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి కార్పొరేట్ల చేతుల్లోకి సహజ వనరులు వెళ్లకూడదన్నారు. పీసా చట్ట స్ఫూర్తిని అర్థం చేసుకుని అమలు చేసినప్పుడే ఆదివాసీలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సర్పంచులు గ్రామాభివృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి గ్రామసభల బలోపేతంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. గిరిజన హక్కుల పరిరక్షణ తనకు ప్రత్యేక బాధ్యతగా చెప్పుకొచ్చారు. ఉన్నవారి కోసం కాదు.. లేని వారి కోసం పనిచేయడమే ప్రజాసేవ అని అన్నారు.

## పీసా అమలు పుస్తకాలకే పరిమితం కాకూడదు..

గిరిజన ప్రాంతాల్లో ఇంకా ప్రాథమిక సదుపాయాల కొరత ఉందని సీతక్క వెల్లడించారు. గుట్టలు కరిగిపోతున్నాయని.. సహజ వనరులు క్షీణిస్తున్నాయన్నారు. గ్రామ పంచాయతీలు, గ్రామసభలను మరింత బలోపేతం చేయాలన్నారు. పీసా అమలులోని సవాళ్లకు వర్క్‌షాప్ చర్చలు పరిష్కార మార్గాలు చూపాలని తెలిపారు. 'సర్పంచ్ సంవాద్' ద్వారా 4,500 మంది సర్పంచులు ఒకే వేదికపైకి వచ్చారన్నారు. సాంకేతికతతో గ్రామీణ పాలనను మరింత సమర్థవంతం చేస్తున్నామని తెలిపారు. పీసా అమలు పుస్తకాలకే పరిమితం కాకూడదని.. గ్రామస్థాయిలో ఫలితాలు కనిపించాలన్నారు. ఆదివాసీల స్వపరిపాలన స్ఫూర్తిని కార్యరూపంలోకి తీసుకురావాలని తెలిపారు. పీసా చట్టం అమలుకు గ్రామసభల నిర్ణయాలకు గౌరవం కల్పించాలన్నారు. గిరిజనుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణకు పీసా చట్టం కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# యువత మనసు గెలిచిన 'సిజెపి'

జూన్ 6న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన భారీ యువజన సమీకరణం సమకాలీన భారత రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా నిలిచింది. ఆన్‌లైన్ వ్యంగ్య వేదికగా ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) అతి తక్కువ సమయంలోనే వేలాదిమంది యువతను వీధుల్లోకి తీసుకురాగల శక్తివంతమైన ఉద్యమంగా రూపాంతరం చెందడం విశేషం. ఈ నిరసన కేవలం పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలపై ఆగ్రహాన్ని మాత్రమే ప్రతిబింబించలేదు. నిరుద్యోగం, నిలకడలేని వేతనాలు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, తగ్గుతున్న అవకాశాలు, ప్రజా సంస్థలపై క్షీణిస్తున్న విశ్వాసం వంటి అనేక సమస్యలతో యువతలో పేరుకుపోతున్న అసంతృప్తిని ఇది బహిర్గతం చేసింది. నిరసన స్థలం నుంచి వచ్చిన నివేదికలు ఒక స్పష్టమైన సామాజిక చిత్రాన్ని చూపించాయి. జరుగుతున్న పరీక్షల అవకతవకలతో నష్టపోయిన విద్యార్థులు, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ పట్టభద్రులు, అధిక పనిభారంతో ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు, కోచింగ్ సెంటర్ల ఖర్చులతో భారమవుతున్న తల్లిదండ్రులు, భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్న చిన్న పట్టణాల యువత అందరూ ఒకే వేదికపై కనిపించారు. వారి ఆందోళనలు కేవలం నీట్ వివాదం వరకే పరిమితం కాలేదు. జంతర్‌మంతర్ వద్ద కనిపించిన దృశ్యం, రాజకీయ రూపాన్ని సంతరించుకుంటున్న ఒక విస్తృత సామాజిక సంక్షోభానికి సంకేతంగా మారింది. ఈ నిరసన ప్రాముఖ్యత దాని పరిమాణంలో మాత్రమే లేదు. అది ప్రతిబింబించిన సామాజిక మనోభావంలో ఉంది. ఎన్నో సంవత్సరాలుగా భారత యువతకు విద్య, కష్టపడి పని చేయడం, పోటీ పరీక్షల్లో విజయం సాధించడం ద్వారా సామాజికంగా ఎదగవచ్చని చేసి చూపించారు. కానీ నేడు లక్షలాది మంది యువత ఖరీదైన కోచింగ్ కేంద్రాలు, పదేపదే వాయిదా పడుతున్న నియామక ప్రక్రియలు, పశ్నాపత్రాల లీకేజీలు, అనిశ్చిత ఉద్యోగాలు, తగ్గుతున్న వాస్తవ ఆదాయాల చక్రంలో చిక్కుకుపోయారు. పట్టభద్రులు కూడా తమ అర్హతలకు తగిన స్థిరమైన ఉద్యోగాలను సంపాదించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో యువతలో మౌనంగా పెరుగుతున్న అసంతృప్తిని ప్రధాన రాజకీయ పార్టీలు గుర్తించకముందే సిజెపి గుర్తించగలిగింది. అదే దాని విజయానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. యువత మనసులోని ఆవేదనకు, నిరాశకు, భవిష్యత్తుపై ఉన్న అనిశ్చితికి సిజెపి ఒక వేదికగా మారగలిగింది. అందుకే ఒక వ్యంగ్య మీమ్‌గా మొదలైన ఈ వేదిక, కొద్ది కాలంలోనే దేశ యువత భావోద్వేగాలకు ప్రతినిధిగా నిలిచిందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) ఉద్యమం అత్యంత వేగంగా విస్తరించడానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైనది, భారత యువతలో అసంతృప్తి ఇప్పటికే పరాకాష్టకు చేరుకున్న సమయంలో ఈ ఉద్యమం ఆవిర్భవించడం. నీట్ పరీక్ష అవకతవకలు వంటి సంఘటనలు కేవలం తక్షణ ప్రేరకాలుగా మాత్రమే పనిచేశాయి. అసలు ఆగ్రహం మాత్రం ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోతోంది. ఆర్థిక అస్థిరత, ఉద్యోగ భద్రత లేకపోవడం, ఉద్యమం విజయానికి మరో ప్రధాన కారణం యువత అర్థం చేసుకునే భాషలో మాట్లాడగలగడం. సంప్రదాయ రాజకీయ ప్రసంగాలు తరచుగా యువతకు దూరంగా, ముందే సిద్ధం చేసిన మాటల్లా అనిపిస్తుంటాయి. అయితే సిజెపి వ్యంగ్యం, హాస్యం, మీమ్స్, స్వీయ వ్యంగ్య చిహ్నాలను ఉపయోగించి డిజిటల్ సంస్కృతిలో పెరిగిన యువతతో భావోద్వేగపరమైన అనుబంధాన్ని ఏర్పరచుకుంది. 'కాక్రోచ్' అనే రూపకాన్ని ఈ ఉద్యమం తన బలంగా మలుచుకుంది. సాధారణ ప్రజలను వ్యవస్థలో అణగారిపోయినవారిగా లేదా నిర్లక్ష్యానికి గురైనవారిగా అవహేళన చేస్తూ ఉపయోగించే ఈ పదాన్ని, ఉద్యమం ఒక గుర్తింపుగా మార్చింది. ఫలితంగా తమను ఎవరూ పట్టించుకోవడం లేదని భావించిన యువతలో ఐక్యత భావన పెరిగింది. సిజెపి ఉద్యమం సంప్రదాయ రాజకీయ సిద్ధాంతాల గీతలను దాటగలిగింది. ఇందులో పాల్గొన్న వారిలో చాలామంది రాజకీయ పార్టీల కార్యకర్తలు లేదా అనుభవజ్ఞులైన ఉద్యమకారులు కాదు. వారు సాధారణ విద్యార్థులు, ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువకులు, మధ్యతరగతి కుటుంబాల సభ్యులు. ఇప్పటికే ఉన్న రాజకీయ పార్టీలతో తమను అనుసంధానించుకోని వారే ఎక్కువ. అందువల్ల ఈ నిరసన ఒక ప్రభుత్వానికి వ్యతిరేకమైన ఉద్యమంగా కాకుండా, రాజకీయ ప్రాతినిధ్య వ్యవస్థపైనే పెరుగుతున్న అసంతృప్తికి ప్రతీకగా నిలిచింది. బొద్దింకల సమర భేరి జంతర్‌మంతర్ వద్ద జరిగిన నిరసనలో వినిపించిన అనుభవాలు ఈ పరిస్థితిని స్పష్టంగా ప్రతిబింబించాయి. కొంతమంది విద్యార్థులు కోచింగ్ ఫీజులకోసం తమ తల్లిదండ్రులు అప్పులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొందరు యువ పట్టభద్రులు సంవత్సరాల తరబడి పరీక్షల కోసం సిద్ధమవుతున్నప్పటికీ, ఆ పరీక్షలు వాయిదాపడటం, రద్దు కావడం లేదా అవకతవకలతో వివాదాస్పదంగా మారడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఇంకొందరు ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసరాల ఖర్చులు పెరుగుతున్నప్పటికీ, వేతనాలు మాత్రం స్థిరంగా ఉండిపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటివరకు విడివిడిగా ఉన్న అనేక సమస్యలు, బాధలు, నిరాశలు జంతర్‌మంతర్ నిరసన ద్వారా ఒకే వేదికపైకి వచ్చాయి. నిరుద్యోగం, పరీక్షల అవకతవకలు, పెరుగుతున్న జీవన వ్యయం, అవకాశాల కొరత వంటి అనేక అంశాలు ఒకదానితో ఒకటి కలిసిపోయి విస్తృత యువజన అసంతృప్తికి రూపం ఇచ్చాయి. అందుకే సిజెపి ఉద్యమం కేవలం ఒక ఆన్‌లైన్ మీమ్ లేదా వ్యంగ్య వేదికగా కాకుండా, భారత యువతలో పేరుకుపోయిన ఆవేదనకు రాజకీయ వ్యక్తీకరణగా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరిన్ని కనుగొనండి రాజకీయ విశ్లేషణ అంతర్జాతీయ వార్తలు ఆన్‌లైన్ వార్తలు సిజెపి ఉద్యమం వేగంగా విస్తరించడానికి కారణాలను అర్థం చేసుకోవాలంటే, భారత యువతను వెంటాడుతున్న ఆర్థిక ఆందోళనలను పరిశీలించాల్సిందే. ప్రపంచంలో అత్యధిక యువ జనాభా కలిగిన దేశాల్లో భారత్ ఒకటి. దీనిని తరచూ 'జనాభా ప్రయోజనం' (డెమోగ్రాఫిక్ అడ్వాంటేజ్)గా అభివర్ణిస్తారు. అయితే యువతకు తగిన ఉపాధి అవకాశాలు లభించినప్పుడే ఆ ప్రయోజనం వాస్తవ రూపం దాలుస్తుంది. ప్రస్తుతం లక్షలాది మంది చదువుకున్న యువకులు, సంవత్సరాలపాటు విద్య కోసం కష్టపడి పెట్టుబడులు పెట్టినప్పటికీ, నిరుద్యోగం లేదా అల్ప ఉపాధి సమస్యలతో సతమతమవుతున్నారు. సమస్య కేవలం ఉద్యోగాలు లేకపోవడమే కాదు. ఉద్యోగాలు ఉన్నవారిలో కూడా చాలామంది తక్కువ వేతనాలు, కాంట్రాక్ట్ ఆధారిత నియామకాలు, అస్థిర ఉద్యోగ భద్రత, అనుకూలం కాని పని పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువత ఆశలు, వాస్తవ పరిస్థితుల మధ్య అంతరం గణనీయంగా పెరిగిపోయింది. నేటి యువత ఉద్యోగ రంగంలో అడుగుపెడుతున్నప్పుడు, తమ తల్లిదండ్రులు తమ కోసం ఊహించిన స్థిరమైన భవిష్యత్తు కంటే మరింత అనిశ్చితితో కూడిన పరిస్థితిని వారసత్వంగా పొందుతున్నామనే భావనలో ఉంది. మరిన్ని కనుగొనండి వీడియో వార్తలు ఆధ్యాత్మిక కంటెంట్ వార్తల సేవ ఈ నేపథ్యంలోనే సిజెపి ఉద్యమం కేవలం పరీక్షల అవకతవకలపై కేంద్రీకృతమైన వేదికగా కాకుండా, విస్తృత ఆర్థిక అసంతృప్తికి ప్రతినిధిగా మారింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కనిపించిన జనసందోహం ఈ మార్పును స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రశ్నాపత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విద్యార్థుల పక్కనే ఉద్యోగాల కోసం పోరాడుతున్న ఎంబిఎ పట్టభద్రులు, పెరుగుతున్న ధరలపై ఆందోళన చెందుతున్న ఉద్యోగులు, తమ పిల్లల భవిష్యత్తుపై భయపడుతున్న తల్లిదండ్రులు కనిపించారు. ఈ కోణంలో చూస్తే, జంతర్‌మంతర్ నిరసన గత దశాబ్దంలో ప్రపంచంలోని పలు దేశాల్లో వెలుగుచూసిన యువజన ఉద్యమాలను గుర్తు చేస్తుంది. ఇలాంటి ఉద్యమాలు కఠిన రాజకీయ సిద్ధాంతాల చుట్టూ కాకుండా, ఆర్థిక అసురక్షిత భావం, అనిశ్చిత జీవన పరిస్థితులు, అవకాశాల కొరత, వ్యవస్థలపై పెరుగుతున్న నిరాశ వంటి అంశాల చుట్టూ రూపుదిద్దుకున్నాయి. భారత యువతలో కూడా ఇదే ధోరణి కనిపిస్తోందని ఈ నిరసన స్పష్టం చేసింది. అందువల్ల సిజెపి ఎదుగుదల ఒక రాజకీయ పరిణామం మాత్రమే కాకుండా, దేశ యువతలో పెరుగుతున్న ఆర్థిక అసంతృప్తి మరియు భవిష్యత్తుపై ఆందోళనకు ప్రతిబింబంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

# పెరుగుతున్న ధరలతో మధ్యతరగతి అధోగతి

### ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి

### 14 రకాల నిత్యావసరాలు అందచేయాలి

### సివిల్ సప్లై కార్యలయం ఎదుట ఐద్వా ధర్నా

హైదరాబాద్,

:పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర సరుకులను అందించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్‌లోని సివిల్ సప్లై కార్యాలయం ఎదుట ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఆర్. అరుణజ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లు లక్ష్మి మాట్లాడుతూ, 2014 ఎన్నికల సమయంలో బీజేపీ అధికారంలోకి వస్తే నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ధరల పెరుగుదలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు, పాఠశాల ఫీజులు నిరంతరం పెరుగుతున్నాయని, దీంతో సామాన్య ప్రజల జీవనం మరింత భారంగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ధరల పెరుగుదల కారణంగా



కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1 కోటి 5 లక్షల 42 వేల 188 బీపీఎల్ రేషన్ కార్డులు ఉన్నాయని, వాటి పరిధిలో 3 కోట్ల 39 లక్షల 96 వేల 239 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి వ్యక్తికి ఆరు కిలోల బియ్యం మాత్రమే అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆహార భద్రతను బలోపేతం చేయాలంటే బియ్యంతో పాటు పప్పులు, వంటనూనెలు, మొక్కజొన్నలు, చక్కెర, కారం, పసుపు, జీలకర్ర, పామాయిల్, కొబ్బరి నూనె, ఆవాలు, జొన్నలు, పల్లీలు, సబ్బులు వంటి మొత్తం 14 రకాల నిత్యావసర సరుకులను రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల అనేక కుటుంబాలు పోషకాహారాన్ని తీసుకోలేకపోతున్నాయని, ముఖ్యంగా మహిళల్లో రక్తహీనత సమస్య అధికమవుతోందని మల్లు లక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. సరైన పోషకాహారం అందక చిన్నారులు కూడా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆహార భద్రతా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేసేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఐద్వా డిమాండ్ చేసింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఆశలత, కె. నాగలక్ష్మి, పి. శశికళ, వై. వరలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బట్టుపల్లి అనూరాధతో పాటు పాల్గొన్నారు.

## డిజిలైటేజషన్, ఎఐలదే కీలక భూమిక

### విద్యార్థులను సవాళ్లకు సన్నద్ధం చేయాలి

### టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ సాగాలి

### విక్రమ సింహపురి స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల నజీర్ పిలుపు

నెల్లూరు,

ప్రస్తుత కాలంలో డిజిటల్ పరివర్తన, కృత్రిమ మేధస్సు ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోందని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. ఉన్నత విద్యాసంస్థలు సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి రావాలంటే డిజిటల్ విద్యను విస్తృతంగా వినియోగించాలని తెలిపారు. మంగళవారం నెల్లూరు జిల్లాలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జరిగిన స్నాతకోత్సవ సభకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విశ్వవిద్యాలయం గత పదిహేడేళ్లుగా నాణ్యమైన విద్య, పరిశోధన, సామాజిక సేవల ద్వారా విశేష ప్రగతి సాధించిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయం ఇటీవల నాక్ నుంచి 3.23 సీజీపీఏతో 'ఎ' గ్రేడ్ సాధించడం గర్వకారణమని ప్రశంసించారు. ఈ విజయంతో జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థానాలను సాధించే సామర్థ్యం విశ్వవిద్యాలయానికి ఉందని తెలిపారు. ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ కింద రూ.20 కోట్ల నిధులు మంజూరయ్యాయని ప్రస్తావించారు. డీప్ ఓషన్ మిషన్ కార్యక్రమం కింద మెరైన్ బయాలజీ విభాగానికి రూ.4.12 కోట్ల గ్రాంట్ లభించడం విశ్వవిద్యాలయ అభివృద్ధికి కొత్త అవకాశాలను కల్పించిందని వివరించారు. ఈ నిధుల ద్వారా పరిశోధన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ విద్య, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి మరింత ఊతమిస్తోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయం చేపడుతున్న జాతీయ సేవా పథకం కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి, కమ్యూనిటీ డెవలప్‌మెంట్, కాలేజ్– టు – విలేజ్, ల్యాబ్ – టు – ల్యాండ్ వంటి కార్యక్రమాలను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. విద్యార్థులు తమ వృత్తి జీవితంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. కరుణ, నిజాయితీ, వినయం, పరస్పర గౌరవం వంటి విలువలను జీవితాంతం పాటించాలని సూచించారు. ఏపీజే అబ్దుల్ కలాం సందేశాన్ని గుర్తుచేస్తూ ప్రపంచానికి మీ అత్యుత్తమ కృషిని అందించాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. అప్పుడు ప్రపంచం కూడా మీకు అత్యుత్తమ అవకాశాలు, గుర్తింపు, విజయాలను తిరిగి అందిస్తోందని తెలిపారు. యువత పెద్ద కలలు కనాలని, పట్టుదలతో కృషి



చేస్తే ఏ లక్ష్యమైనా సాధించగలరని చెప్పుకొచ్చారు. విద్యే సమాజ మార్పునకు అత్యంత శక్తివంతమైన ఆయుధమని ఉద్ఘాటించారు. విద్యా రంగం, పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించే వర్క్‌షాప్‌లు, సెమినార్లు, సదస్సులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. తమ జ్ఞానం, నైపుణ్యాలను సమాజ శ్రేయస్సు కోసం వినియోగించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు.

## సింగరేణిని కాపాడాల్సింది ప్రభుత్వమే

### ప్రభుత్వమే దోచుకుంటూ పోతే ఎలా

### బొగ్గు నిల్వలను మంత్రి శ్రీధర్ బాబు చూపించాలి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్

హైదరాబాద్,

సింగరేణి సంస్థ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ మండిపడ్డారు. సింగరేణి సంస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. కానీ ఆ సంస్థను ప్రభుత్వమే దోచుకుంటుందని విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. జూన్ 5వ తేదీన 26 లక్షల 28 వేల మెట్రిక్ టన్నులు బొగ్గు ఉందని సింగరేణి అధికారులు



వెల్లడించారని ఆయన వివరించారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11.00 గంటలకు ఆ బొగ్గు నిల్వలను చూపించాలని మంత్రి శ్రీధర్ బాబును.. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. 3 లక్షలకు పైగా బొగ్గు నిల్వ ఉందన్నారని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తాను, మంత్రి శ్రీధర్ బాబు.. ఇద్దరమే అక్కడికి వెళ్తామన్నారు. బొగ్గు నిల్వ లేకపోతే తప్పు చేశామని ప్రభుత్వం ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా సింగరేణి విషయంలో జోక్యం చేసుకోలేదని గుర్తు చేశారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత సింగరేణిలో ఆయన వేలు పెట్టారని స్పష్టం చేశారు. రెండు, మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వలేని పరిస్థితి సింగరేణిలో నెలకొందన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు మాట్లాడలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. సింగరేణిలో 26 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గుపై సీబీసీఐడీతో విచారణ జరిపేలా ఆదేశించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. రూ.4 వేల కోట్ల ఓవర్ డ్రాఫ్ట్ ఎందుకు తీసుకున్నారో చెప్పాలని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. దీనిపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డితోపాటు బండి సంజయ్ కూడా బాధ్యత వహించాల్సి ఉందన్నారు. గతంలో సింగరేణిలో 20 వేల ఉద్యోగాలు ఉండే.. కేసీఆర్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత కారుణ్య నియామకాలు కింద 16 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు. దీంతో ఆ సంస్థలోని 36 వేల మంది ఉద్యోగులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. బొగ్గు లేకుండా ఎందుకు ఆదాయపు పన్ను కట్టారో చెప్పాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.

## స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు మంత్రి పరామర్శ

విశాఖపట్నం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటనలో గాయపడిన వారిని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ పరామర్శించారు. మంగళవారం)ఉదయం షీలానగర్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో క్షతగాత్రులను మంత్రి పరామర్శించి.. వారి ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘటన దురదృష్టకరమైనదన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారిలో ముగ్గురు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని పరామర్శించానని.. మెరుగైన వైద్య చికిత్స అందుతోందని తెలిపారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

## చిమిర్యాల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**సంస్థాన్ నారాయణపురం మే 10 (న్యూస్ వార్)**

చిమిర్యాల గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మల్లేపల్లి మోహన్ రెడ్డికి 60,000/- , మల్లేపల్లి బాలమణికి 55,000/- , సుర్వి పద్మ--శంకరయ్యలకు 23,500/- , దామ ముత్యాలుకి 60,000/- , ముద్దంగుల ముత్తమ్మకి 11,000/- , సూర్వీ వెంకటయ్యకి 18,000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు గ్రామ మాజీ సర్పంచ్ దొనూరి జైపాల్ రెడ్డి అందచేశారు వారు ఈ సందర్భంలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఇలాంటి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిమిర్యాల గ్రామ ఉప సర్పంచ్ ఉప్పుల అండాలు యాదయ్య, వార్డు సభ్యులు దామ మల్లేష్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేశాని దిలీప్, కేశాని రాజు, సూర్వి ముత్యాలు, మర్రి ఇస్తారి, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించండి

### 9వ వార్డు సమావేశంలో కమిషనర్ ఎల్ మల్లేశం పిలుపు



**చండూర్ మే 9 (న్యూస్ వార్)**

పద్మావతి కాలనీ గణేష్ మండపం వద్ద మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం, 9వ వార్డు కౌన్సిలర్ కలిమికొండ పారిజాతజనార్ధన్, వార్డు ఆఫీసర్ బి. సాయిరాం అద్వర్యంలో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగామున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ, వార్డు పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాద్యత అని ఆయన గుర్తుచేసారు. తాగునీటి సంరక్షణ, వర్షపు నీటి సేకరణ, డ్రైన్ల శుభ్రత, రహదారుల నిర్వహణ, వీధి దీపాల సక్రమ నిర్వహణ వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సహకారంతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి, నిరంతరం కృషి చేస్తామని అలాగే చండూరు పట్టణ అభివృద్ధికి పట్టణ ప్రజలు అందరు సహకరించాలని ఆయన కోరారు. 9వ వార్డు కౌన్సిలర్ కలిమికొండ పారిజాతజనార్ధన్ మాట్లాడుతూ, వార్డులో ఈ మద్య చేపట్టిన కంపచెట్ల తొలగింపు, విధిదీపాల ఏర్పాటు గురించి తెలియజేసారు అలాగే కాలువల్లో చెత్త వేయకూడదు అని, ప్రజలు కూడా పరిశుభ్రత విషయంలో భాద్యతగా ఉండాలని, భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఏర్పాటు చేసుకొని పరిశుభ్రతకు పాటుపడాలని వార్డు ప్రజలను ఆమె కోరారు . ఈ కార్యక్రమములో వార్డ్ ఆఫీసర్స్ ఎ. జగన్, బి. సాయిరాం, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి, బిల్ కల్లెక్టర్స్, వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషియన్స్, మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల నిషేధానికి కృషి.. సర్పంచ్ ఒగ్గు రవి

: పెన్ పహాడ్ గ్రామంలో గత 99 రోజులుగా నిర్వహించిన ప్రతిష్టాత్మక ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల ముగింపు గ్రామసభ బుధవారం నిర్వహించారు గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి అధ్యక్షతన నిర్వహించిన సభలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపులను నిషేధిస్తున్నామని, గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారికి సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు చేపడతానని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల బలుపేతానికి గ్రామపంచాయితీ నుండి బాధ్యత వహిస్తామని గ్రామంలో ఎక్కడ బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు సర్పంచ్ నిర్ణయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీ ఓ బీస్ రాజేశ్వర్, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు....

# అక్రమ కేసులు, రాజకీయ కక్షసాధింపులను ప్రజలు తిప్పికొడతారు: బీఆర్ఎస్ నాయకులు



రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, అధికార దుర్వినియోగం చేసి ప్రజల హక్కులను కాలరాస్తున్న రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు.మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్ మాట్లాడుతూ, అక్రమ కేసులు బనాయించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ పాలన సాగించాలనే ప్రయత్నాలను ఎవరూ సహించరని అన్నారు. ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు.మండల సీనియర్ నాయకుడు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, అడవి శ్రీరాంపూర్‌లో జరిగిన ఘటనలో అసలు నిందితుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ, అతడిని కాపాడేందుకు బీఆర్ఎస్ నాయకుడు పూదరి సత్యనారాయణ గౌడ్‌పై అక్రమ కేసులు నమోదు చేసి అసలు అంశాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.టీబీజీకేఎస్ నాయకుడు నాగలి సాంబయ్య మాట్లాడుతూ, నిందితులపై చర్యలు తీసుకోకుండా నిజం మాట్లాడుతున్న పూదరి సత్యనారాయణ గౌడ్‌పై చర్యలకు దిగడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని విమర్శించారు.బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇజ్జగిరి సాకేత్ మాట్లాడుతూ, పోలీస్ వ్యవస్థ ప్రజల భద్రత కోసం పనిచేయాల్సి ఉందని, ఏ రాజకీయ పార్టీకి లేదా నాయకులకు అనుకూలంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. విధి నిర్వహణలో పక్షపాతం ప్రదర్శించే అధికారులపై భవిష్యత్తులో చట్టబద్ధమైన చర్యలు తీసుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.పార్టీ సీనియర్ నాయకుడు పుల్లెల కిరణ్ మాట్లాడుతూ, మంథని నియోజకవర్గంలో గతంలో జరిగిన కక్షపూరిత రాజకీయాలను ప్రజలు ఇంకా మరచిపోలేదని అన్నారు. అధికార బలంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన రాజకీయాలకు ప్రజలు ఇప్పటికే తగిన తీర్పు ఇచ్చారని, మళ్లీ అలాంటి రాజకీయాలను పునరావృతం చేయాలనే ప్రయత్నాలను ప్రజలు సహించరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల ప్రసాద్, ఆసం తిరుపతి, దామర శ్రీనివాస్, సైండ్ల సత్యనారాయణ, జాపతి శేఖర్, ధర్మల సంపత్, రొడ్డ శ్రీనివాస్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సమిష్టిగా పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు.

## భీమారంలో సీసీ కెమెరాల ప్రారంభం

### ప్రజల భద్రతకు మరింత బలోపేతం: మంత్రి వివేక్ వెంకటస్వామి

:





మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణను మరింత పటిష్టం చేసే దిశగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి బుధవారం ప్రారంభించారు. ముందుగా ఈ సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన భీమారం మండల సర్పంచులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులకు మంత్రి వివేక్ వెంకట స్వామి శాలువాలతో సన్మానిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆధునిక కాలంలో సీసీ కెమెరాలు నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు నిర్భయంగా జీవించేందుకు నిఘా వ్యవస్థలు ఎంతో అవసరమన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రజల భద్రతను మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ, సీసీ కెమెరాలు నేరాలను అరికట్టడమే కాకుండా, నేరస్తులను గుర్తించడంలో పోలీసులకు ఎంతో సహాయపడతాయని చెప్పారు. ప్రజలు కూడా తమ ఇళ్లు, వ్యాపార సంస్థల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని భద్రతా చర్యల్లో భాగస్వాములు కావాలని సూచించారు.భీమారం మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు మరియు రద్దీ ప్రాంతాల్లో ఈ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో ట్రాఫిక్ పర్యవేక్షణ, నేరాల నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనకు వీలుకానుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భీమారం మండల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమారంలో ఘనంగా 'గ్రామ సభ'.. పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి వివేక్, సీపీ అంబర్ కిశోర్ ఝా

### పరిశుభ్రత, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి: మంత్రి వివేక్ వెంకటస్వామి

### డస్ట్‌బిన్ల విధానం, 'అరైవ్ అలైవ్' నిబంధనలపై ప్రజలకు అవగాహన, ప్రతిజ్ఞ






మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో బుధవారం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరవగా, రామగుండం పోలీస్ కమిషనర్ (సీపీ) అంబర్ కిశోర్ ఝా విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. వేదికపై గ్రామ సర్పంచ్ ఉస్కమల్ల విజయలక్ష్మి తో పాటు, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య ,మంచిర్యాల డిసిపి భాస్కర్, జైపూర్ ఏ సి పి వెంకటేశ్వర్లు, సిఐ నవీన్, సిఐ కృష్ణ, ఎస్ఐ రాజేందర్ , కాంగ్రెస్ జిల్లా నాయకులు చేకుర్తి సత్య నారాయణ రెడ్డి, మండల అద్యక్షులు పోడెటి రవి, వివిద గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమారం గ్రామ సర్పంచ్ విజయ లక్ష్మి మాట్లాడుతూ మన గ్రామాన్ని మనమే శుభ్రం గా ఉంచు కోవాలని, రానున్న వర్షాకాలం లో ప్రజలకు వ్యాదులు రాకుండా ఇంటి లో నుండి వచ్చే చెత్త ను గ్రామ పంచాయతీ సేకరించే చెత్త వాహనం లోనే వేయాలని, బహిరంగ ప్రదేశాలలో వేయకూడదని గ్రామ అభిరుద్ధి కి అందరూ సహకరించాలని చెప్పారు . గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, రోడ్డు భద్రత నియమాలకు సంబంధించిన పలు కీలక పోస్టర్లను, అవగాహన పత్రాలను మంత్రి మరియు సీపీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఘనంగా 'ఎస్.డబల్యూ.ఏం రూల్స్ 2026' పోస్టర్ ఆవిష్కరణ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నూతనంగా అమల్లోకి వచ్చిన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ "4 డస్ట్‌బిన్ల విధానం" (తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన చెత్త) కు సంబంధించిన వాల్ పోస్టర్లను మంత్రి వివేక్ వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇంటి వద్దే చెత్తను వేరు చేద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం' అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

**'అరైవ్ అలైవ్' తో రోడ్డు ప్రమాదాల నివారణ:**

రామగుండం పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై చేపట్టిన "ఆతీతీఆజవ ఆశ్రీఆజవ" (అరైవ్ అలైవ్) ప్రచార కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్లను సీపీ అంబర్ కిశోర్ ఝా ఆవిష్కరించారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,